1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 354 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 24 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 02 ISSUE : 354 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 24 December 2025 PAGES : 8 PRICE : 3/-

## బిహార్‌లోని నీతీశ్ పాలనపై శశిథరూర్ ప్రశంసలు..



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 23)
కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు . రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. –మిగతా 2లో

## ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 23)
ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. "1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల –మిగతా 2లో

## అమరావతి దినదినాభివృద్ధి చెందాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 23)
శ్రీరామచంద్ర మిషన్ కమలేష్ డి.పటేల్ (దాజీ) అమరావతిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. పురపాలకశాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. రాజధానిలో కొనసాగుతున్న వివిధ నిర్మాణ పనులు, ఇక్కడ నెలకొల్పిన విశ్వవిద్యాలయాలు, భవిష్యత్తులో రాబోయే సంస్థలు, పర్యావరణ హితంగా రాజధానిని తీర్చిదిద్దుతున్న తీరు... తదితర అంశాలను సీఆర్డీఏ కమిషనర్ కె.కన్నబాబు, ఇతర అధికారులు దాజీకి వివరించారు. అమరావతి బృహత్ ప్రణాళికపై సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవతేజ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం హైదరాబాద్ శివారు కన్హా శాంతి వనాన్ని సందర్శించాలని పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, ఏడీసీ ఛైర్‌పర్సన్ డి.లక్ష్మీ పార్థసారథిని దాజీ ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సహకారంతో ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని, ఈ ప్రాంతంలో ప్రజలందరికీ సమ్మిళిత వృద్ధిలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. అమరావతి నగరం దినదినాభివృద్ధి చెందుతూ రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. దాజీ మూడు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రానికి వచ్చారు.

# భయం వద్దు.. మళ్లీ ఆ పాలన రాదు




నా గొంతులో ప్రాణం ఉండగా రాష్ట్ర సమగ్రతను దెబ్బతీయనివ్వను
ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమయ్యే వరకూ కూటమి
ఆ పాలనకు మన పాలనకు తేడా ఉండాలి
రాష్ట్రంలో శాంతిభద్రతలు ముఖ్యం
భయపడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 23)
ఆ పార్టీ వాళ్ల పేర్లు చెప్పడం కూడా ఇష్టం లేదు. అదొక రౌడీల సమూహం అనిపిస్తుంటుంది నాకు. వారి విధానాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుంటే వారితో గొడవ పెట్టుకునేందుకూ సిద్ధమే. రాజ్యాంగ పరిధిలో సిద్ధాంతపరంగా పోరాటం చేస్తాం. కాదు, కూడదు అంటే చొక్కా మడిచి ముందుకు వస్తాం.

**పరోక్షంగా వైకాపాను ఉద్దేశించి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు**

రాష్ట్రంలో ప్రజలు కానీ.. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతర అధికారులు కానీ ఎవరూ భయపడాల్సిన పని లేదని, మళ్లీ వాళ్లు (వైకాపా) అధికారంలోకి రారని, అలాంటి పరిస్థితులు రాబోవని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రకటించారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్ర సమగ్రతకు భంగం రానీయబోనని, ఇందుకు ఎన్ని ఎత్తులైనా వేస్తానని వెల్లడించారు. పాత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు ఎవరి బెదిరింపులకూ భయపడకుండా శాంతిభద్రతలను కాపాడాలని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మంచి పోలీసు అధికారులకు ప్రజలు అండగా నిలవాలన్నారు. జనసేన పార్టీలో ఉంటూ ప్రభుత్వ పదవులు పొందిన వారు బాధ్యతాయుతంగా –మిగతా 2లో

## అక్కసుతోనే పీపీపీ విధానంపై రాద్ధాంతం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 23)
రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు పాలనను చూసి కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అటల్–మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో సోమవారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మిస్తుంటే రాద్ధాంతం చేస్తూ కోటి సంతకాలు అంటూ హడావుడి చేస్తున్నారు. అసలు తాము సంతకాలే చేయలేదని ప్రజలు అంటున్నారు. ఒకవేళ ప్రేతాత్మలు, ఆత్మలు సంతకాలు పెట్టాయా? అయిదేళ్లూ రాష్ట్రాన్ని ఏవిధంగా నాశనం చేశారో అందరూ చూశారు. గత పాలకులను భవిష్యత్తులోనూ తరిమికొట్టాలి. ఎవరైనా చనిపోతే 200 మందితో పరామర్శలకు వెళ్లి హడావుడి చేస్తారు' అని పరోక్షంగా వైకాపాపై విమర్శలు గుప్పించారు. ప్రధాని మోదీ సారథ్యంలో సీఎం చంద్రబాబు, –మిగతా 2లో

## సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా కనకమేడల...

కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ నేతకు కీలక పదవి
సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా కనకమేడల రవీంద్ర కుమార్
టీడీపీ–ఎన్డీఏ సంబంధాల్లో కీలక పరిణామంగా విశ్లేషణ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 23)
తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్‌కు కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవి లభించింది. సుప్రీంకోర్టులో అదనపు సొలిసిటర్ జనరల్‌గా (ఏఎస్‌జీ) ఆయన్ను నియమిస్తూ కేంద్ర న్యాయశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన మూడేళ్ల పాటు కొనసాగనున్నారు.ఈ నియామకంతో కనకమేడల సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలక కేసుల్లో వాదనలు వినిపిస్తారు. అదనపు సొలిసిటర్ జనరల్ పదవి కేంద్ర ప్రభుత్వ న్యాయవ్యవస్థలో అత్యంత ముఖ్యమైనది. అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్‌కు సహాయకుడిగా వ్యవహరిస్తూ, సుప్రీంకోర్టు, హైకోర్టులలో ప్రభుత్వం తరఫున వాదించాల్సి ఉంటుంది.కనకమేడల రవీంద్ర కుమార్‌కు న్యాయ, రాజకీయ రంగాల్లో –మిగతా 2లో

## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 23)
మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు. పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా –మిగతా 2లో

## ప్రజల్ని దోచుకునే ఏ అవకాశాన్నీ మోదీ వదలడం లేదు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 23)
ప్రజలను దోచుకోవడానికి మోదీ ప్రభుత్వం ఏ అవకాశాన్నీ వదిలిపెట్టడం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైల్వే టికెట్ల ధరలను పెంచిన నేపథ్యంలో ఆయన సోమవారం ఎక్స్‌లో ఈ మేరకు పోస్ట్ చేశారు. ఒకే ఏడాదిలో రెండోసారి, అందునా కేంద్ర బడ్జెట్‌కు ముందే రైల్వే ఛార్జీలు పెంచడం ప్రజలపై భారమని ఆయన అన్నారు. మోదీ పాలనలో రైల్వేలు నిర్లక్ష్యం, నిరాసక్తతకు గురయ్యారని విమర్శించారు. రైల్వేకు ఆదాయం వస్తున్నా, సేవలు మెరుగుపడటం లేదన్నారు. రైల్వేలో 3.16 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వీటి భర్తీకోసం యువత ఎదురు చూస్తోందని గుర్తుచేశారు. భద్రతనూ పణంగా పెడుతున్నారని, 2014-23 మధ్య రైలు ప్రమాదాల్లో 2.18 లక్షల మంది చనిపోయారని చెప్పారు. ప్రచారమే తప్పిస్తే స్టేషన్ల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## భారత్- బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ రష్యా కీలక వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 23)
భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య ఇటీవల ఉద్రిక్తతలు పెరిగిన విషయం విదితమే. అంతర్గత అశాంతితో పాటు ఇటీవలి రాజకీయ పరిణామాల నేపథ్యంలో –మిగతా 2లో

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
2 | 24.12.25 బుధవారం

# మాచర్ల నియోజకవర్గంలో విషాద ఘటన

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 23)



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామ శివారులోని జాతీయ రహదారి ఎన్‌హెచ్ 565 పై మంగళవారం తెల్లవారుజామున విషాదకర సంఘటన చోటుచేసుకుంది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఒక పెద్దపులి మృతి చెందింది. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా విజయపురి సౌత్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుజాత మాట్లాడుతూ విజయపురి సౌత్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలో మొత్తం నాలుగు పెద్దపులులు ఉన్నాయని, అందులో ఒక పులి తెల్లవారుజామున గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృత్యువాత పడిందని తెలిపారు. పులి మృతితో అటవీశాఖలో కలకలం రేగింది. ఘటనపై కేసు నమోదు చేసి, పులిని ఢీకొన్న వాహనాన్ని గుర్తించే పనిలో అటవీశాఖ, పోలీస్ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. అటవీ జంతువుల సంరక్షణ కోసం జాతీయ రహదారులపై వేగ నియంత్రణ, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పర్యావరణవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పాస్టర్లకు దుస్తులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 23)

ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మంగళవారం ఎన్ఎస్ కార్యాలయంలో చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి మంగళవారం పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి ఏటా మా ట్రస్ట్ ఆధ్వర్యంలో పాస్టర్లకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వంద మంది పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు.

మొదటి పేజీ తరువాయి

# భయం వద్దు.. మళ్లీ ఆ పాలన రాదు

ఉండాలని వివరించారు. ఎలాంటి తప్పుడు సెటిల్‌మెంట్లు చేసినా ఊరుకునేది లేదని స్పష్టంచేశారు. ప్రతి ఒక్కరూ తమ పదవి ద్వారా ప్రజలకు అంతో ఇంతో మంచి చేయాలని కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో సోమవారం 'పదవి–బాధ్యత' అనే కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీలో ఉంటూ ప్రభుత్వం ద్వారా పదవులు పొందిన నాయకులందరితో పవన్ కల్యాణ్ సమావేశమై మాట్లాడారు. ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.

పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పవన్ కల్యాణ్

### అప్పటి వరకు కూటమి బలమే కోరుకుంటా..

'నేను 10, 15 ఏళ్లు కూటమి పాలన ఉండాలని తరచూ చెప్పేది మనం, మన పార్టీ తగ్గాలని, ఎవరినో బలోపేతం చేయాలని కాదు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పరిస్థితుల్లో అందరం ఒకరితో ఒకరు కొట్టుకుంటూ ఉంటే అరాచకమే రాజ్యం ఏలుతుంది. అలాంటి పరిస్థితి అంటే నాకు భయం. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసిన తర్వాత అందరూ ఒకస్థాయికి వచ్చిన తర్వాత అప్పుడు వేరే ఆలోచన చేద్దాం. అప్పటి వరకు కూటమి బలంగా ఉండాలని కోరుకుంటున్నా. ఒక మాజీ ముఖ్యమంత్రి.. తాము మళ్లీ అధికారంలోకి వచ్చి చంపేస్తామని, పోలీసు అధికారులకు తామంటే ఏమిటో చూపిస్తామని అనడం, కాంట్రాక్టర్లను బెదిరించడం వంటివి చేస్తున్నారంటే తప్పుడు సంకేతాలు వెళ్తాయి. పెట్టుబడులకు, పర్యాటకానికి కూడా ఇబ్బందే. ఎవరూ భయపడకండి, మళ్లీ ఆ పాలన రాదు' అని పవన్ కల్యాణ్ అన్నారు.

### పనితీరు గుర్తించే 3,459 పదవులు ఇచ్చాం

'కూటమి ప్రభుత్వంలో 3,459 మంది జనసేన నాయకులకు నామినేటెడ్ పదవులు ఇచ్చాం. మరికొందరిని త్వరలో నామినేట్ చేస్తాం. మొదటి నుంచి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసినవారికీ, పార్టీ కోసం కష్టపడినవారికి ఎలాంటి సిఫార్సులు లేకుండా పదవులు ఇచ్చాం. ఓడిపోయినా పార్టీ కోసం నిలబడ్డవారిని గుర్తించాం. ఎమ్మెల్యేలు 21 మంది, ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్సీలు, ఇన్ని కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నారంటే పవన్ కల్యాణ్ ఒక్కరే కారణం కాదు. మనందరి భావజాలం, పోరాట పటిమ. ఏ పార్టీకైనా సమున్నత సిద్ధాంతం ఉండాలి. అందుకే 7 సిద్ధాంతాలను ఎంతో లోతుగా ఆలోచించి ప్రకటించాం. కులాల కోసం నేను పార్టీ పెట్టలేదు. జనసేన పార్టీ ఎదిగేకొద్దీ విస్తరించే పార్టీ. ఎందరినో కలుపుకొని వెళ్లే పార్టీ. జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ మనది. పార్టీ కన్నా సగటు ప్రజలే నాకు ముఖ్యం. ప్రజలు ఏదీ చెప్పరు. వారి కోపాన్ని ఎన్నికల్లోనే చూపిస్తారు. మన నాయకులు ఎవరూ భూపంచాయితీలు, సెటిల్‌మెంట్లు చేయొద్దు. అధికారాన్ని దుర్వినియోగం చేయకండి. నేను అధికారాన్ని దుర్వినియోగం చేయను. మీరు చేస్తే చూస్తూ ఊరుకోను' అని హెచ్చరించారు.

# భారత్- బంగ్లాల మధ్య ఉద్రిక్తతల వేళ రష్యా కీలక వ్యాఖ్యలు

భారత్ కు బంగ్లాదేశ్ దూరమవుతోంది. భారత్ పట్ల శత్రుభావంతో వ్యవహరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ లోని రష్యా రాయబారి అలెగ్జాండర్ గ్రిగొరివిచ్ ఖోజిన్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశంతో శత్రుత్వం మంచిది కాదంటూ బంగ్లాదేశ్ కు హితవు పలికారు. వైరాన్ని వీడి ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని సూచించారు. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటంలో భారత్ పాత్రను గుర్తు చేసుకోవాలని చెప్పారు.ఢాకాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఖోజిన్ మాట్లాడుతూ.. "భారత్ తో ఉద్రిక్తతలను ఎంత త్వరగా తగ్గించుకుంటే అంత మంచిది. 1971 లో బంగ్లాదేశ్ కు స్వాతంత్ర్యం వచ్చిందంటే కారణం భారతదేశం చేసిన సాయమేననే విషయం మర్చిపోవద్దు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అవసరమైన సాయం చేసేందుకు రష్యా సిద్ధంగా ఉంది. భారత్, బంగ్లాదేశ్, రష్యా.. మూడు దేశాలు కలిసి పనిచేస్తూ అభివృద్ధి సాధించాలి. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గించుకోవడం ఆసియా ప్రాంతంలో స్థిరత్వానికి దోహదపడుతుంది" అని వ్యాఖ్యానించారు.

అదేసమయంలో భారత్, బంగ్లాదేశ్ ల ద్వైపాక్షిక సంబంధాల్లో రష్యా తలదూర్చాలని అనుకోవడం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలు మరింత పెరగకూడదని రష్యా భావిస్తోందని, అవసరమైన పక్షంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ముందుకు రావడానికి సిద్ధమని ఖోజిన్ స్పష్టం చేశారు.

# బిహార్‌లోని నీతీశ్ పాలనపై శశిథరూర్ ప్రశంసలు..

థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెలువడ్డాయి.

# ఆధునిక పరిశోధనల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ: సీఎం చంద్రబాబు

సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొస్తోంది. విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం" అని చంద్రబాబు వివరించారు.

# సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

# అక్కసుతోనే పీపీపీ విధానంపై రాద్ధాంతం

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ఏపీ అభివృద్ధి చెందుతోందని మంత్రి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపుపొందేలా దేశాన్ని ప్రధాని మోదీ అభివృద్ధి చేశారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ విలువలు కలిగిన నేత అని, అణు పరీక్షలతో దేశ సత్తా చాటారని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కొనియాడారు. ఈ నెల 25న అమరావతిలో జరిగే ముగింపు సభలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టులో ఏఎస్‌జీగా కనకమేడల...

సుదీర్ఘ అనుభవం ఉంది. ఆయన సీనియర్ న్యాయవాదిగా సుప్రీంకోర్టు, హైకోర్టులలో పలు కీలక కేసులను వాదించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున కూడా గతంలో వాదనలు వినిపించారు. రాజ్యాంగం, పరిపాలన అంశాలపై ఆయనకు మంచి పట్టు ఉంది. 2018 నుంచి 2024 వరకు టీడీపీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి, పార్లమెంటులో చురుకైన పాత్ర పోషించారు. టీడీపీ లీగల్ సెల్‌లోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉన్న తరుణంలో, ఆ పార్టీకి చెందిన నేతకు ఇంతటి ముఖ్యమైన న్యాయ పదవి దక్కడం రాజకీయంగా కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన కేసుల్లో బలమైన న్యాయ ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉందని చెబుతున్నారు.

# నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో 2కే రన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 23)




మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని సెవెన్ హిల్స్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మార్కాపురం పట్టణ నాయి బ్రాహ్మణ సోదరుల సౌజన్యంతో 2కే రన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అప్పట్లో అన్ని వర్గాల ప్రజల సహకారంతో మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం 63 రోజుల పాటు ఉద్యమాలు చేశామని, తదనంతరం అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన పుట్టిన రోజు వేడుకలకు మార్కాపురం విచ్చేసినప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా ప్రకటిస్తానని వాగ్దానం చేసి ఇచ్చిన మాట కట్టుబడి మార్కాపురం ప్రత్యేక జిల్లా ప్రకటించడం సంతోషకరమన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లాతో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కర్షకులు, కార్మికులు, వ్యాపారవర్గాలు లబ్ధి పొందుతారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రత్యేకంగా చేతివృత్తుల వారికి కూడా న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ నాయీ బ్రాహ్మణ సోదరులు ముందుండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# గొల్లపల్లిలో 'రైతన్న మీకోసం' వచ్చే ఏడాది నాటికి వెలుగొండ జలాలు

### గ్రీన్ ఫీల్డ్ హైవేని గత ప్రభుత్వం అడ్డుకొని తర్లుపాడు మండల అభివృద్ధి కుంటు పడేల చేసింది ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి




(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 23)



రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటిని పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. తర్లుపాడు మండలం గొల్లపల్లి పంచాయితీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రైతన్న మీకోసం' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మన పూర్వీకులు ఆరికలు, కొర్రలు, సజ్జలు, జొన్నలు వంటి తృణధాన్యాలను సాగు చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవారని ఎమ్మెల్యే గుర్తుచేశారు.తృణధాన్యాల సాగుకు పెట్టుబడి తక్కువని, రైతులు వీటిపై దృష్టిపెట్టాలనికోరారు.కూటమిప్రభుత్వంతృణధాన్యాలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా చిన్నపాటి పరిశ్రమల స్థాపనకు సబ్సిడీలు ఇచ్చి రైతులను ఆర్థికంగా బలోపేతం చేస్తామన్నారు. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహిస్తూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తర్లుపాడు మండలానికి వెలుగొండ జలాలు తెచ్చేందుకు తాము చేసిన పోరాటాన్ని ఎమ్మెల్యే వివరించారు. వచ్చే ఏడాది లోపు వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి, రైతులకు సాగునీరు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మార్కాపురం ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లాగా ప్రకటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పట్ల గొల్లపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటానికి గ్రామ ప్రజలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి రావి బాషాపతిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య, క్లస్టర్ ఇంచార్జి మేకల వెంకట్, చింతలపూడి వెంకటేశ్వర్లు, వేసేపోగు జాన్, కొలగట్ల నారాయణరెడ్డి, సానికొమ్ము కోటిరెడ్డి, దాసు, ఈర్ల వెంకయ్య, నంద్యాల కాశయ్య, నంబుల లక్ష్మయ్య, పెసల వెంకటేశ్వర్లు, గుర్రపుశాల నరసింహా, కందుల చిట్టిబాబు, షేక్ ఖాసీంవలి, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిత్యం కృషి

**రాబోయే రోజుల్లో ప్రపంచంలో భారతదేశం నెంబర్ కాబోతున్నది**
**ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**
**ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టే సమయం వస్తుంది**
**రాష్ట్రంలో 16 వేల పైనే టీచర్లును భర్తీ చేయడం జరిగింది**
**ప్రతి సంవత్సరం డిఎస్సి ద్వారా టిచర్లు నియమించడం జరుగుతుంది**
**జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి**









**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 23)**

రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లా కేంద్రం నందు గ్రాంట్ సియం ఎష్యురెన్స్, పియంశ్రీ రూ.148.80, రూ.64.70 లక్షలతో నూతనంగా నిర్మించిన పురపాలక ఉన్నత పాఠశాల భవనంను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే నరేంద్రవర్మ, యం పి తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలసి జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వము యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. 2024 డిసెంబర్ 7న ఇదే పాఠశాల నందు మెగా పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొన్న సందర్భంగా ఈ పాఠశాలలో ఉన్న సమస్యలను ఇబ్బందులను స్వయంగా ముఖ్యమంత్రి పరిశీలించి వెంటనే ముఖ్యమంత్రి ఎస్యూరెన్స్ ద్వారా రూ.148.80 లక్షలు ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారంగా సంవత్సరంలోపే ఈ పాఠశాల భవనాలు నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. దీన్నిబట్టి రాష్ట్రంలో విద్యకు ఎంత ప్రధాన అయితే ఇస్తున్నామని, విద్యార్థులు భవిష్యత్తులో బాగుండాలని, అన్ని విధాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16 వేల పైన టీచర్లను నియమించడం జరిగిందన్నారు. తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా రాష్టానికి కళ్ళుగా పనిచేసే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం డొక్కా సీతమ్మ పేరుతో సన్నబియ్యంతో నాణ్యతమైన భోజనం పిల్లలకు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో సీట్లు లేవని బోర్డు పెట్టే విధంగా విద్యాశాఖ మంత్రి పని చేస్తున్నారన్నారు. పిల్లలు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే వాళ్ళ తల్లిదండ్రులకు జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరం క్రితం మెగా పేరెంట్స్ మీటింగ్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారంగా పాఠశాల భవనం పూర్తి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 10వ తరగతి విద్యార్థుల కోసం వందరోజుల ప్రణాళికతో అందరు పాస్ అయ్యే విధంగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారంగా కూటమి ప్రభుత్వం మాట నిలుపుకొందన్నారు. నీతికి నిజాయితీకి నిలువెత్తిన మనిషి ముందుచూపు ఉన్న మన రాష్ట్రానికి దేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో అవసరం ఉందన్నారు. ప్రతి నిత్యం ప్రజల బాగు కోసం రాష్ట్ర అభివ ృద్ధి కోసం ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. 2014 - 19 సంవత్సర మధ్యలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పునాదులు వేసిన పాఠశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ద ృష్టి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించి రూ.148.80 కోట్లు విధులు మంజూరు చేయడం, పీఎం శ్రీ ద్వారా రూ.64.70 లక్షలు నిధులు మంజూరు కావడంతో సంవత్సరంలోగా భవనాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఈ ఒక్క సంవత్సరం కాలంలోనే బాపట్ల జిల్లాలో ఏడు నియోజకవర్గాల కంటే బాపట్ల నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పాఠశాల భవన నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగా ఉన్నారు. రాష్ట్రంలోనే మన పాఠశాలకు అత్యంత ప్రాచీన చరిత్ర కలిగి ఉందని. ఈ పాఠశాలలో చదివిన ఎందరో ఉన్నత స్థాయిలో వున్నారు. ఇప్పటి పిల్లలు కూడా వారిని స్ఫూర్తిగా తీసుకొని కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. పిఎంశ్రీ ద్వారా ఏర్పాటు చేసే పాఠశాలలో అన్ని రకాల మౌళికలు సదుపాయాలు కల్పించడంతో పాటు రూ.10 లక్షలతో కంప్యూటర్ లాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేటి విద్యార్థులు సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్న సస్తాయి చేరాలని విద్యార్థులకు చూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాటశాల విద్యార్థులకు 5 వేల నోట్ బుక్స్‌ను జిల్లా కలెక్టర్, మంత్రి, యంపి, ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ రాజశేఖర్ బాబు, శివ నారాయణ, ఆర్డీఓ పి గ్లోరియా, డిఈఓ డి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రఘునాధ్‌రెడ్డి, తహశీల్దార్ షేక్ సలీమా, పాఠశాల టీచర్లు, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## సిఎం ను కలిసిన జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, డిసెంబర్ 23)**

ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను కలిశారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ ఉగ్ర మంగళవారం టిడిపి కార్యాలయం నుండి నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ అధ్యక్షులతో పాటు మరికొందరి నాయకులను జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర సిఎం దగ్గరకు తీసుకెళ్ళారు. హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డిని మొదటగా సిఎం చంద్రబాబునాయుడు కు పరిచయం చేశారు. హనుమంతునిపాడు మండలంలో పార్టీ అభివృద్ధికి మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా సిఎం దృష్టికి తీసుకెళ్ళారు. ఆరు మండలాల పార్టీ అధ్యక్షులతో పాటు పట్టణ అధ్యక్షులు ఫిరోజ్‌ను కూడా ముఖ్యమంత్రి అభినందించారు. నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులుగా పని చేసిన వెలిగండ్ల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి కూడా వెలిగండ్ల పార్టీ పరిస్థితిని ముఖ్యమంత్రి కి క్షుణ్ణంగా వివరించారు. కనిగిరి నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు యువ అధ్యక్షులు పని చేయాలని సిఎం ఆకాంక్షించారు. ఈ టీంతో కనిగిరి టీడీపీ కి కంచుకోటలాగా నిలుస్తుందని సిఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఉగ్ర జిల్లాలో పార్టీకి మరింత బలం చేకూర్చి యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లో కూడా పార్టీ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని సిఎం చంద్రబాబుకు హామీ ఇచ్చినట్లు పార్టీ నాయకులు తెలిపారు. సిఎంను కలిసిన వారిలో డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రమా శ్రీనివాసులు, పార్టీ అధ్యక్షులు బొల్లా నరసింహారావు, రమేష్, కొండా కృష్ణారెడ్డి, రామయ్య, షరీఫ్, రవి, తదితరులు ఉన్నారు.

## రైతు సేవ కేంద్రమా.. లేక చెత్త నిల్వ కేంద్రమా

**అధ్వానంగా రైతు సేవ కేంద్రము పరిసరాలు**
**చిట్ట అడవిని తలతీస్తున్న గ్రామ సచివాలయం**
**చోద్యం చూస్తున్న అధికారులు**




**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిసెంబర్ 23)**

బద్వీడు చెర్లోపల్లి గ్రామ రైతు భరోసా సేవా కేంద్రాన్ని రైతు సేవా కేంద్రమా లేక చెత్త నిలువ కేంద్రం అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముక్కు మూసుకొని సేవా కేంద్రంలోకి పనులకు వెళ్లాల్సి వస్తుందని వాపోతున్నారు. పెద్దారవీడు మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో ని రైతు భరోసా సేవ కేంద్రం, గ్రామ సచివాలయం పరిసరాలు గత కొన్ని నెలల నుంచి అధ్వానంగా మారిపోయింది. కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లు పెరిగిపోయి అడవిని తలపిస్తుంది. కార్యాలయం ఆవరణలోనే చెత్త వేస్తుండటంతో డంపింగ్ చేయడం తలపిస్తుంది. గత కొన్ని నెలల (తరువాయి 4లో...)

## పుట్టిన పత్రం జారీ

### చిన్నారి చదువుకు దారి తెరుచుకుంది

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 23)**




బాపట్ల మండలం అమృతలూరు గ్రామం ఇంటూరు గ్రామానికి చెందిన దేవిసింగ్ తన కుటుంబంతో ఇంటూరు గ్రామంలో నివసిస్తూ పానీపూరి విక్రయంతో జీవనం సాగిస్తున్నారు. ఆయన కుమారుడు కార్తీక్ కుషుభాహ్, రాజస్థాన్‌లో జన్మించినప్పటికీ, పాఠశాలలో చేరడానికి అవసరమైన జనన ధృవీకరణ పత్రం లేనందున సమస్యలు ఎదుర్కొన్నారు. ఇంటూరులో చదువుకు ఆధార్ తప్పనిసరి, ఆధార్ కోసం జనన, ధృవీకరణ అవసరం కాబట్టి చిన్నారి పాఠశాల చేరకపోవాల్సి వచ్చింది. ఈ సమస్యపై పీజీఆర్ఎస్ ద్వారా అర్జీ దాఖలు చేసిన వెంటనే అమృతలూరు మండల తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ల సహకారంతో కేసు పరిశీలించారు. అవసరమైన ధృవీకరణల తర్వాత, ఇంటూరు (తరువాయి 4లో...)

## యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి పై అభిమానం చాటుకున్న లోహేంద్రబాబు



**తన రక్తంతో విగ్నేష్‌రెడ్డి ఛాయాచిత్రాన్ని గీయించిన వైనం**
**లోహేంద్రను గుండెకు హత్తుక్ను విగ్నేష్‌రెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 23)**

ఐ టిడిపి పొదిలి మండల అధ్యక్షుడు రామనబోయిన లోహేంద్ర బాబు యువనేత కందుల విగ్నేష్ రెడ్డి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నాడు. తన రక్తంతో యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి చిత్రపటాన్నీ గీయించాడు. ఆ చిత్రపటాన్ని విదేశాల నుంచి వచ్చిన విగ్నేష్‌రెడ్డికి మంగళవారం ఉదయం మార్కాపురంలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన రక్తంతో గీయించిన విగ్నేష్‌రెడ్డి చిత్రపటాన్ని అందజేశారు. ఈ క్రమంలో విగ్నేష్‌రెడ్డి లోహేంద్రను తన గుండెలకు హత్తుకుని తన పై చూపిన ఈ అభిమానాన్ని తాను జీవితాంతం గుర్తుంచుకుంటానని భావోద్వేగంతో తెలియజేశారు. ఇలాంటి అభిమానులను ఒక్క కందుల కుటుంబమే దక్కించుకుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు... ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిత్యం కృషి







## చెంచులకు దుప్పట్లు పంపిణీ చేసిన జీసస్ వే ఆఫ్ గాస్పెల్ పరిచారకులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, డిసెంబర్ 23)**

జీసస్ వే ఆఫ్ గాస్పెల్ ఆధ్వర్యంలో మండలంలోని బిలగొంది చెంచుగూడెంలోని 28 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీసస్ వే ఆఫ్ గాస్పెల్ పరిచారకులు వారికి క్రీస్తు గురించి సువార్తను అందించారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీసస్ వే ఆఫ్ గాస్పెల్ పరిచారకులు బ్రదర్ హానోకు (శ్రీను), బ్రదర్ హర్షిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస పూజలు




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, డిసెంబర్ 23)**

శ్రీ రుక్మిణి సత్య భామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఈ నాటి ధనురుమాస పూజలు దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు జవ్వాజి విజయ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శ్రీమాన్ కారంపూడి సాయి మోహన్ విశేష పూజలతో అత్యంత వైభవోపేతంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో డోగిపర్తి మల్లికార్జునరావు, చినమన గొంద సుబ్రహ్మణ్యం స్వామి, కుర్రి శ్రీ రామాంజినేయులు, వేమూరి పుల్లమ్మ, బాసు సుజాత, మాదల రాజ్యలక్ష్మీ, కొప్పుల కృష్ణవేణి, ఇన్నమూరి సుబ్బులు, మంచికంటి లక్ష్మీ, గోసు అరుణ, భవనము గాలేమ్మ, ఈర్ల లావణ్య, భవనము రామకృష్ణ రెడ్డి, చాలా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 25న మనుస్మృతి దహనం చేయండి

**దళిత, బహుజనులకు**

**దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు పిలుపు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**

డిసెంబర్ 25న 98వ మను స్మృతి దహన దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ నాయకత్వంలో 1927 డిసెంబర్ 25న మహారాష్ట్రలోని మహాద్‌లో దళితులు అంటరానితనం, కుల వివక్ష, స్త్రీల పట్ల వివక్షకు వ్యతిరేకంగా మనుస్మృతిని బహిరంగంగా దహనం చేసిన చారిత్రక సంఘటన జరిగిందన్నారు. ఇది కుల వ్యవస్థను, దానిలోని అణచివేత సిద్ధాంతాలను తిరస్కరించడానికి, సమాజంలో సమానత్వం, గౌరవం కోసం జరిగిన ఒక శక్తివంతమైన నిరసనగా పేర్కొన్నారు. ఈ ఘటన కొనసాగింపులో భాగంగానే మనుస్మృతిని దహనం చేస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా మను స్మృతిని దళిత, బహుజనులు తగలబెడుతూనే ఉన్నా, మను స్మృతిని బతికించాలని మనువాద, అగ్రకుల శక్తులు ప్రయత్నిస్తూనే ఉన్నాయన్నారు. దళితులు ఏమరుపాటుగా ఉంటే మను స్మృతి మళ్ళీ వస్తుందన్నారు. మను స్మృతి మళ్ళీ రాకుండా దళితులు మెలుకువగా ఉండాలని, దేశ వ్యాప్తంగా జరిగే 'మనుస్మృతి దహన్ దివాస్' ను ఘనంగా నిర్వహించాలన్నారు.

## రైతు సేవ కేంద్రమా.. లేక చెత్త నిల్వ కేంద్రమా

నుంచి చెత్త పేరకపోవడంతో దుర్వాసన రావడంతో రైతులు రైతు సేవ కేంద్రంలోకి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలల నుంచి చెత్త పేరుకుపోయి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు విమర్శిస్తున్నారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## పుట్టిన పత్రం జారీ చిన్నారి చదువుకు దారి తెరుచుకుంది

పంచాయతీ కార్యదర్శి సిఫార్సు ప్రకారం, చిన్నారికి జనన ధృవీకరణ పత్రం జారీ చేశారు. దీంతో దేవిసింగ్ కుమారుడికి( కార్తీక్ కుషుభాహ్) ఆధార్ నమోదు మార్గం సుగమమై, పాఠశాలలో చేరేందుకు అవకాశం లభించింది. చదువుకు అడ్డుగా నిలిచిన సమస్య తొలగిపోవడంతో అర్జిదారుడు శ్రీ దేవిసింగ్ గారు, ఆయన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను మానవీయంగా, త్వరితగతిన పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం చూపుతున్న స్పందనకు ఇది మరో విజయ గాథగా నిలిచింది.

## బాల కార్మిక నిర్మూలనకు అందరూ భాగస్వాములు కావాలి

**బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ వేము రామాంజనేయులు**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**

బాల కార్మికులు నిర్మూలనకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా డిస్టిక్ టాస్క్ ఫోర్స్ వారి సహకారంతో రెస్క్యూ ఆపరేషన్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ డ్రైవ్ లో భాగంగా 16 డిసెంబర్ నుండి 22 డిసెంబర్ వరకు జిల్లాలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సూచనతో చైల్డ్ లేబర్ యాక్ట్ 1986 పీ అండ్ ఆర్ ప్రకారం వివిధ ప్రాంతాల్లో జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషన్ వారు స్పెషల్ చైల్డ్ లేబర్ డ్రైవ్ ను లైన్ డిపార్ట్మెంట్ (పోలీస్, డీసీపీయూ, ఐసీడిఎస్, ఎన్ జి ఓ) వారి సహకారంతో జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అందులో ఒంగోలు, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, దర్శి, కంభం, అద్దంకి మొదలగు ప్రాంతాలలో చైల్డ్ లేబర్ డ్రైవ్ ఏరియాలో నిర్వహించగా ఒక్క ఒంగోలులోని ఏఎల్‌వో-2 నుండి గుర్తించబడిన 4 గురు చైల్డ్ లేబర్ ని పట్టుకోవడం జరిగింది. అందులో వినాయకుడి గుడి బైక్ మెకానిక్ షాపు, గాంధీ రోడ్డు ప్లాస్టిక్ షాపు, ఆటో మెకానిక్ గుంటూరు రోడ్డు షాపు, ఎలక్ట్రికల్ షాపు ఒంగోలు లో పట్టుబడిన బాలలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. పిల్లలకు, వారి తల్లిదండ్రులకి సీడబ్ల్యూసీ ఛైర్ పర్సన్ వేము రామాంజనేయులు కౌన్సిలింగ్, జేజే యాక్ట్ యొక్క ఆవశ్యకతను, రైట్ టు ఎడ్యుకేషన్ వివరించారు. అదే విధంగా 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పనుల్లో పెట్టకూడదని, అలా పెట్టిన యెడల ఐఆర్ నమోదు చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. వాటితో పాటు 18 సంవత్సరాలు లోపు పిల్లలను అపారకరమైన పనుల్లో పెట్టకూడదని పిల్లలను పనిలో పెట్టటం చట్ట రీత్యా నేరమని వారిని స్కూల్స్ కి పంపాలని తల్లిదండ్రులకు వారి బంధువులకు చైర్మన్ తెలియపరిచినారు, ఇదేవిధంగా ఎవరైనా పిల్లల చేత పనిచేయుచున్నారా అనే పక్క సమాచారం మన దగ్గర ఉండాలని, నెల నెల ఫాలో అప్ రిపోర్ట్ ను బాలల సంరక్షణ విభాగం వారిని సేకరించాలని ఆదేశించినారు, పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగించి వారు రెగ్యులర్‌గా స్కూల్‌కి వెళ్తున్నారో లేదో గమనించాలన్నారు. రిపోర్ట్‌ను సిడబ్ల్యూసి బెంచ్‌నకు ఇవ్వాలని డీసీపీయు, ఎన్‌జీవో వారిని ఆదేశించారు. కార్యక్రమంలో సిడబ్ల్యూసి మెంబర్స్, సార్డ్స్ ఎన్జీవో సుమన్, సుష్మ, డిసిపియు ఫిమేల్ వర్కర్ సమాధానం పాల్గొన్నారు.

## పిల్లి మాణిక్యరావుకు సత్కారం

**ఇది మాదిగ జాతికి దక్కిన గౌరవం**

**సుజన్ మాదిగ**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**



గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావును మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పార్టీ కార్యాలయంలో వ్యవస్థాపక తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందమూరి ఎన్టీ రామారావు విగ్రహం ఎదుట పిల్లి మాణిక్యరావు చేత కేక్ కట్ చేయించి ఆయనకు పూల బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాదిగలకు రాజకీయంగా గుర్తింపు కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో సుదీర్ఘ కాలంగా పనిచేసి తెలుగుదేశం పార్టీలో చేరి, అంచేలంచెలుగా పదవులు పొందుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు సాధించడం పట్ల పిల్లి మాణిక్యరావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగరం కూడా గుంటూరు జిల్లాలోనే ఉందని, అంత పెద్ద రాజకీయ ప్రాముఖ్యత కలిగిన జిల్లాలో అధికార పార్టీలో జిల్లా అధ్యక్షుడిగా కల్పించడం సంతోషకరమన్నారు. ఎస్సీ వర్గీకరణ చేయడంతోపాటు, ఎస్సీ ఉద్యోగులలో కూడా పదోన్నతుల్లో ఉప వర్గీకరణ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని అభినందిస్తున్నామని సుజన్ తెలియజేశారు. అదేవిధంగా ఎస్సీలకు అందజేయాల్సి ఉన్న సంక్షేమ పథకాలు, ఏడాది చివరిలోపైన ఈ ఆర్థిక సంవత్సరం చివరిలోపైన, బ్యాంకు లింకేజీ రుణాలు ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా సత్వరమే ఎస్సీ నిరుద్యోగ యువతి యువకులకు అందజేయాలని, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకు వెళ్లాలని మాణిక్యరావు ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పిఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, డొక్కా శ్రీనివాసరావు, తేళ్ల జయరాజ్, బందారు సురేష్, పొగడ్త నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో క్రిస్మస్ పండుగ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**

ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాల ప్రాంగణంలో క్రిస్మస్ పండుగను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఆనందంతో సమిష్టిగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి దేవి, అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ వై వి హనుమంతరావు తమ శుభాకాంక్షలు, మార్గదర్శక సందేశాలను అందించారు. వారి ప్రోత్సాహకరమైన మాటలు కార్యక్రమానికి మరింత ఉత్సాహం, స్ఫూర్తిని నింపాయి. ఈ సందర్భంగా డాక్టర్ డి బుజ్జిబాబు యేసుక్రీస్తు జననం, ఆయన సందేశాలైన ప్రేమ, క్షమ, శాంతి విలువలను వివరిస్తూ ప్రసంగించారు. విద్యార్థులు క్రిస్మస్ పాటలు ఆలపిస్తూ సంగీతానికి అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకలను జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి సహ విద్యార్థులు, మిత్రులతో పంచుకున్నారు. క్రిస్మస్ వేడుకలలో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పెయింటింగ్ పోటీలు నిర్వహించగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలన్నింటిని డాక్టర్ జి నవనీత కృష్ణన్, డాక్టర్ శిరీష, క్రాంతి, ఉజ్జ్వల కార్యక్రమాన్ని సమర్థవంతంగా పర్యవేక్షించారు. ఈ క్రిస్మస్ వేడుకలు కళాశాల ప్రాంగణంలో ఐక్యత, సాంస్కృతిక సౌభ్రాతృత్వాన్ని, ఆనందాన్ని ప్రతిబింబించాయని నిర్వాహకులు తెలిపారు.




## పేద విద్యార్థినికి ఆర్థిక సాయం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**

ఒంగోలులోని రవిప్రియ మాల్‌లో మంగళవారం ఓ పేద విద్యార్థినికి ఆమె చదువు నిమిత్తం రూ.30వేల చెక్‌ను మేము సైతం ఫౌండేషన్ ఫౌండర్ జనసేవ శ్రీనివాస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్ చేతులు మీదగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ 104, ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)

ఆంధ్రప్రదేశ్ 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నాకు యూనియన్ జిల్లా అధ్యక్షులు అబ్బూరు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిలుగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేట్ కార్పొరేట్ సంస్థలకి వైద్య విభాగాన్ని వివిధ చీలికలుగా మార్చి అప్పజెప్పటం దారుణమని విమర్శించారు .కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో ఆశ్రిత పక్షపాతానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని అందులో భాగంగానే గత ప్రభుత్వం అరబిందోకి, ఈ ప్రభుత్వం భవ్య సంస్థకి 104 సంస్థ నిర్వహణను అప్పగించింది .వారు బాధ్యతలు చేపట్టి ఎప్పటికీ ఆరు నెలలైనా ఇంతవరకు కార్మికులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇవ్వలేదు. సెలవు పెడితే జీతాలు తగ్గించి చెల్లిస్తున్నారు. క్యాజువల్ సెలవులు లేకుండా చేస్తున్నారు. గతం లో ఇచ్చిన వేతనాల కంటే తగ్గించి జీతాలు ఇవ్వటం దారుణమని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ సెలవులు కార్మిక చట్టాల ప్రకారంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు ఏవి భవ్య సంస్థ అమలు జరపడం లేదని అమలు జరిపే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తీసుకొని రావాలని డిమాండ్ చేశారు .కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా ఇవ్వాలి. అదే విధంగా భవ్య యజమాన్యం కక్ష సాతింపు చర్యలకు పూనుకొని కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తుందని విమర్శించారు ఈ విధానాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు సక్రమంగా చెల్లించట్లేదు పే స్లిప్పులు ఇవ్వట్లేదు. గత యాజమాన్యం ఇంతవరకు ఫైనల్ సెటిల్మెంట్ చేయకపోవడం దుర్మార్గమని అదే సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే కోడలు తీసుకురావటం పోరాటాల త్యాగాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దు చేయడం కార్పొరేట్ ప్రయోజనాల కోసమేనని వీటిని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు కోడ్లు రద్దయ్య వరకు పోరాటాలు ఉధృతం చేయాలని విజ్ఞప్తి చేశారు 104 సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని భవ్య యజమానంతో చర్చించి త్రైపక్షిక కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనకు పూర్తిస్థాయిలో సిఐటియు సహకరిస్తుందని తెలిపారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు ప్రధాన కార్యదర్శి కె రవివర్మ, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, నరేంద్ర, సుబ్బయ్య, శ్రీకాంత్, ఉదయ భాస్కర్, వెంకటేశ్వర్లు, వంశి రెడ్డి, దేవ కరుణ, కళ్యాణి, కళ్యాణ్ కుమార్, తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం డిఆర్ఓకి వినతి పత్రం సమర్పించారు.

## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం









(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, డిసెంబర్ 23)

మండలంలోని కే అగ్రహారం శ్రీవిద్య నికేతన్ పాఠశాలలో మంగళవారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలే అందరికీ ఆహారంగా వస్తున్నాయని దేశానికి రైతు వెన్నుముక పేర్కొన్నారు. రైతుల వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే ఇంటూరి పండుగల కానుక





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 23)

మండల పరిధిలోని కరేడు గ్రామ పంచాయతీ నందు మంగళ వారం రోజున మునుపెన్నడు జరగని విధంగా పారిశుద్ధ కార్మికు లకు క్రిస్మస్, నూతన సంవత్సర సంక్రాంతి పండుగల సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు కార్మికుల సేవను గుర్తించి పొడపాటి సుధాకర్‌ను పంపి రూ.25వేలు వారి సొంత నగదు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదామ్, ఈవో భాస్కర్, చెంచురామిరెడ్డి, కోమట్ల వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను, వాయిల శీను, కన్నా ప్రసాద్, చిట్టా ప్రభాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మర్రిపోయిన వెంకయ్య, పాలచంద్రరావు, గోపాల్, పోల్ రెడ్డి, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం అభిషేకం కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ మారం వెంకారెడ్డి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 23)

చీమకుర్తి మండలం కాండూరివారి అగ్రహారంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన అభిషేకం కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డి సకుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల పార్లమెంట్ ఎన్నికలు












(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 23)

ఏపీ మోడల్ స్కూల్, కనిగిరి నందు స్కూల్ పీపుల్ లీడర్, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్లను ఎన్నుకునేందుకు బాలల పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియలో భాగంగా స్కూల్ పీపుల్ లీడర్ స్థానానికి 5 మంది అభ్యర్థులు, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ స్థానానికి 6 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఈ ప్రక్రియకు మూడు రోజులు ముందుగానే పోటీ చేస్తున్న అభ్యర్థులు వారికి కేటాయించిన ఎన్నికల చిహ్నాలతో ప్రతి తరగతికి వెళ్లి పాఠశాల నిర్వహణకు విద్యార్థుల ఎదుర్కొంటున్న సమస్యలకు వివిధ రూపాలలో పరిష్కారాలు సాధిస్తామని వాగ్దానాలు చేసి ఓటును అభ్యర్థించడం జరిగింది. ఎన్నికల ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్ ఎన్నికల తరహాలో సాగింది ఎన్నికల అనంతరం నిర్వహించిన కౌంటింగ్ ఫలితాలలో స్కూల్ పీపుల్ లీడర్ స్థానానికి పోటీ చేసిన ఎం రేవంత్ సాయి అత్యధికంగా 68 ఓట్లు సాధించగా, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ స్థానానికి పోటీ చేసిన టి తేజశ్రీ 48 ఓట్లతో ఘన విజయం సాధించారు.

ప్రధానోపాధ్యాయురాలి అభినందన : అనంతరం నిర్వహించిన అభినందన సభలో ప్రధానోపాధ్యాయురాలు తులసి పద్మావతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలనే ఉద్దేశంతో పార్లమెంటు తరహాలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎంతో ఉత్సాహంతో విద్యార్థులు ఎన్నికల ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును ఉపయోగించుకొని తమకు నచ్చిన అభ్యర్థులను ఎన్నుకున్నారని విద్యార్థులను అభినందించారు. స్కూల్ పీపుల్ లీడర్‌గా ఎన్నికైన రేవంత్ సాయి, అసిస్టెంట్ స్కూల్ పీపుల్ లీడర్ గా ఎన్నికైన టి తేజశ్రీలకు ప్రత్యేక శుభాకాంక్షలు అందించారు. పాఠశాల నిర్వహణలో ఇరువురి భాగస్వామ్యం ఎంతో అవసరమని, ఇదే తరహాలో క్లాస్ పీపుల్ లీడర్ల ఎన్నిక కూడా జరుగుతుందన్నారు. అందరి సహకారంతోనే పాఠశాల నిర్వహణ చక్కగా సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టి రమణయ్య, సాంఘిక ఉపాధ్యాయులు ఎ మధుమతి, వెంకటేశ్వర్లరెడ్డి, సల్మా, ఇతర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పెంపు పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)

దేశం, ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి భారతదేశంలో ఎలక్ట్రితక్ ప్యాసింజర్ కార్ల తయారీ ప్రోత్సాహక పథకం క్రింద సంస్థల నుండి వచ్చిన దరఖాస్తులు, పథక అమలుకు కేటాయించిన నిధులు మరియు దేశీయ కంపెనీలు, సామర్థ్య లబ్దిదారులకు అవగాహన పెంపు చర్యల గురించి ఈ మధ్య ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర పరిశ్రమల శాఖ సహాయక మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సమాధానమిస్తూ దేశం, ఆంధ్రప్రదేశ్‌లో బ్యాటరీ నుండి విద్యుత్ తీసుకొని ఎలక్ట్రిక్ మోటారుతో నడిచే ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి ఎలక్ట్రిక్ ప్యాసింజర్ కార్ల తయారీ ప్రోత్సాహక పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని క్రింద సంస్థల నుండి దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానించిందన్నారు. 21-10-2025 తేదీ వరకు దరఖాస్తులేమీ రాలేదని తెలిపారు. ఈ పథకం గురించి దేశీయ కంపెనీలు, సామర్థ్య లబ్దిదారులకు అవగాహన పెంపుచేయుటకు సమర్ధ లబ్ధిదారులతో సంప్రతింపుల సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రోత్సహించేదానికి, రాష్ట్రాలను, సంబంధిత మంత్రిత్వ శాఖలను, కంపెనీలను కోరడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

## శ్రీగిరిలో వైభవంగా శ్రీవారి ఆస్థానం శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను గానం చేసారు. గాయని ఫణి దీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఈ నెల 30వ తేదీ మంగళవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి) పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి వెల్లడించారు.

## కనిగిరి డిపో నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 23)
కనిగిరి ఆర్‌టిసి డిపో గ్యారేజ్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసినారు. పాస్టర్ దావీదు క్రీస్తు యొక్క పుట్టుక సువార్త వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చేసుకునే అతి పెద్ద పండుగ అని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు మనందరికీ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.ప్రపంచమంతా చేసుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఏసుక్రీస్తు చూపిన బాటలో మనమంతా నడవాలని సర్వమానవాళి సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు,గ్యారేజ్ సిబ్బంది, డ్రైవర్స్, కండక్టర్ లు,విశ్రాంతి ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 23)
శారద నర్సింగ్ హోమ్ వారి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండవరపు వెంకటేష్ మాట్లాడుతూ పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. జీసస్ దీవెనల వల్ల అందరి కుటుంబాలు సంతోషాన్ని అశ్వాదిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారద నర్సింగ్ హోమ్ సిబ్బంది తమ వైద్యులను ఘనంగా సత్కరించుకున్నారు.

## చాకిచెర్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 23)
మండలంలోని చాకిచెర్ల గ్రామం రైతు సేవా కేంద్రం పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి విజయకుమార్ మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని, పంట నమోదు వలన ప్రభుత్వం వారు ప్రకటించు అన్ని సబ్సిడీలను వినియోగించుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. అందులో భాగంగా మద్దతు ధర దాన్యం కొనుగోలు, వడ్డీ లేని పంట రుణాలు, పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ చేసిన రైతులకు భీమా వర్తింపు జరుగుతుంది అని, పంట నమోదు కావలసిన రైతులు తమ పొలం పాసుబుక్, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకొని గ్రామం లోని విఏఏ, విహెచ్ఎను కలవాలని తెలియజేసారు. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన క్రింద వరి పంట ఎకరాకు 168 చెల్లించినచో భీమా క్రింద రూ.42,000 పొందవచ్చునని, తక్కువ ప్రీమియంతో వర్షాలు, తఫానులు, ఇతర ప్రకృతి వైపరీత్యముల నుండి పంటకు నష్టం జరిగినా, రైతు నష్ట పోకుండా భీమా సౌకర్యం రైతుకు అండగా ఉంటుందన్నారు. వరి పంట కు సంభందించి భీమా డిసెంబర్ 31వరకు గడువు ఉన్నదని, రైతులు అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ స్వర్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు ఎన్‌డిఏ ప్రభుత్వ లక్ష్యం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి










(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 23)
రైతు శ్రేయస్సు ఎన్‌డిఏ ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దరిమడుగు గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయ విధానాల్లో పెరటి తోటల పెంపకం పై సంబంధిత అధికారులతో ముందుగా ప్రసంగించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండా మోకాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్ని విధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతమైన మార్కాపురం జిల్లాగా ప్రకటించడంలో వివక్షత చూపించారన్నారు. అప్పట్లో తాము ప్రతిపక్షంలో ఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని జిల్లా సాధన కోసం సుమారు 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆ సమయాలలో పోలీసులతో తమను దీక్షలు చేయకుండా లాఠీలను ఉపయోగించి తమ పై అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్‌లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లోని ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగ పడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలనా విధానాన్ని చూసి వైఎస్ఆర్ పార్టీ వాళ్లు జీర్ణించుకోలేక కోటి సంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీల పై గ్రామ, గ్రామాన తప్పెట్లు, మేళతాళాలతో ఊరేగుతున్నారన్నారు. అలాంటి వారికి మీరే తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పై మీ ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతు సోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితో పాటు, మన ఆరోగ్యాలు కూడా చెడిపోయి అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడిన ఎరువులను ఉపయోగించారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలన్నారు. సీజనల్‌గా పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కలిగే విధంగా ప్రభుత్వం అవకాశం కలిపిస్తుందన్నారు. సంబంధిత అధికారులను రైతులు పండించే పంటల పై వారి సలహాల ప్రకారం ఎరువులను ఉపయోగించి లాభసాటిగా మారాలన్నారు. రైతు డీలా పడినట్లు అయితే దేశమే అన్ని విధాల నష్టపోతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీనిరందిస్తున్నామన్నారు. ప్రతి రైతు డిమాండ్‌తో కూడిన పంటలను సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అగ్రిటెక్లాంటి పరిస్థితి కల్పించిందన్నారు. రైతులు బాగుపడాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ లాంటి విధానాలను అలవర్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం 13 వేల కోట్ల రూపాయలతో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ పరిశ్రమలను 175 నియోజకవర్గాలలో ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పిస్తుందన్నారు. రైతులు పండించిన ప్రతి పంటను సంబంధిత అధికారులతో నమోదు చేయించుకుని కరువు కాటకాలు సంబంధించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి ఫసల్ బీమా లాంటి పథకాల ద్వారా రైతులు ఆర్థికంగా నిలుదొక్కుకుంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ హిట్ అయిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటికి వెళ్లి ఏ ప్రభుత్వం మంచిదో మీరే బేరీజు వేసుకోవాలన్నారు.

ప్రజా తీర్పుకు మించిన తీర్పు మరొకటి లేదన్నారు. అనంతరం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ అయిన మార్కాపురం జిల్లాగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి గ్రామ మహిళలు, టిడిపి నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేసి వారి ఆనందాన్ని పంచుకున్నారు.

# సిద్ధార్థ పాఠశాలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిసెంబర్ 23)
మండలంలోని ముటుకుల సిద్ధార్థ హైస్కూల్‌లో మంగళవారం కరస్పాండెంట్ మానుకొండ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాస్టర్ జన్నపోగు విజయ్ కుమార్ హాజరై ప్రత్యేక ప్రసంగం అందించారు. క్రిస్మస్ ఆవిర్భావం, యేసు క్రీస్తు జనన మహిమ, ఆయన ప్రేమ సందేశం మరియు మానవతా విలువలను ఆయన సందేశాత్మకంగా వివరించారు. యేసు జననం ప్రపంచానికి శాంతి, ప్రేమ, సేవ అనే మౌలిక విలువలను అందించిందని, క్రిస్మస్ పండుగ అసలు భావం ప్రేమ, క్షమ, భరోసా, సమానత్వమని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్ధ హై స్కూల్ సిబ్బంది సెమీ క్రిస్మస్ కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.















## మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుంది

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 23)
ప్రకాశం జిల్లా దొనకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ 11.11.2025 న అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ నంద్యాల శ్రీనివాసులు భార్య రాధకి బ్యాంక్ అఫ్ బరోడా వారు పోలీస్ శాలరీ ప్యాకేజీ పథకం కింద అందించిన రూ.15 లక్షల చెక్కును మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబం యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమని, మీరంతా పోలీస్ శాఖలో భాగమని, వారికి ప్రభుత్వం నుండి అందవలసిన ఇతర అన్ని బెనిఫిట్స్‌ను త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రోజు అందజేసిన ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంత భరోసా కలుగుతుందనే ఆశిస్తున్నామన్నారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని, పోలీసు శాఖ వారికి అండగా నిలుస్తుందని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, ఆర్ఐ రమణారెడ్డి, సీతారామిరెడ్డి, బ్యాంక్ అఫ్ బరోడా ఒంగోలు బ్రాంచి మేనేజర్ వికాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులను లూటీ చేసిన రఘురామరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలి

## మాల జాతిపై ద్వేషంతోనే ఐపీఎస్ అధికారులు సంజయ్ అరెస్టు, సునీల్ సస్పెండ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు జూలియన్ డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, డిసెంబర్ 23)**

బ్యాంకులను లూటీ చేసిన రఘురామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించి, అరెస్టు చెయ్యాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ డిమాండ్ చేశారు. మంగళవారం చీరాలలోని దళిత మహాసభ కార్యాలయంలో జూలియన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మాల ఉద్యోగులు, అధికారులపై వేధింపులు పెరిగాయన్నారు. మాల జాతిపై ద్వేషంతోనే చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ఐపీఎస్ అధికారులు సంజయ్ ను అరెస్టు, సునీల్ కుమార్ ను సస్పెండ్ చేయించిందన్నారు. ఇటీవల పీవీ సునీల్ కుమార్ ఐపీఎస్ ఇటీవల డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు మీద సీబీఐ నమోదు చేసిన చీటింగ్ కేసు గురించి, రఘురామను డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తొలగించడం గురించి బహిరంగ ప్రకటన చేశారన్నారు. సునీల్ కుమార్ బహిరంగ ప్రకటన ఐపీఎస్ అధికారుల సర్వీస్ రూల్స్ కు విరుద్ధమని విమర్శలు చేయడాన్ని జూలియన్ తప్పుపట్టారు. విమర్శించేవాళ్ళ కంటే సర్వీస్ రూల్స్ గురించి సునిల్ కుమార్ కే బాగా తెలుసన్నారు. ఆత్మ గౌరవం కోసం డీజీపీ హెూదా, ఉద్యోగం వదులుకోవడానికి సునీల్ కుమార్ సిద్ధపడ్డారని జూలియన్ అభిప్రాయపడ్డారు.

సునీల్ కుమార్ ఐపీఎస్ ప్రకటనను దళిత మహాసభ స్వాగతిస్తుందన్నారు. చంద్రబాబు మాల ద్వేషి అని, అందుకే మాల జాతిని అణిచివేసేందుకు విద్య , ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ప్రభుత్వ బాధ్యతను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వర్గీకరణ చేశామని, మాదిగలకు మేలు జరిగిందని గొప్పలు చెబుతున్న చంద్రబాబు, రాష్ట్రంలోని బ్యాక్లాగ్ పోస్టుల్ని ఎందుకు భర్తీ చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే, వెంటనే బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే మాదిగ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని జూలియన్ డిమాండ్ చేశారు. చంద్రబాబుకు మాదిగలపై ప్రేమ ఉంటే, రాష్ట్రంలో ప్రభుత్వ మేనేజ్మెంట్ కింద జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని జూలియన్ డిమాండ్ చేశారు.




చంద్రబాబుకు మాదిగలపై ఉన్నది ప్రేమ కాదని, మాలలపై ద్వేషమన్నారు. పీవీ సునీల్ కుమార్ ఒక్కడే కాదు, ఏ ఒక్క మాల కులస్తుడు కూడా ఆత్మాభిమానం చంపుకుని ఏ నాయకుడి దగ్గర గులాంగిరీ చెయ్యరనే సత్యాన్ని చంద్రబాబు గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రంలో దళిత సంక్షేమం కుంటుపడిందని, ప్రజలు గమనిస్తు న్నారని, డైవర్షన్ పాలిటిక్స్ కోసం మాల జాతి అధికారుల్ని, ఉద్యో గుల్ని వేధిస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు, సస్పెన్షన్లు చేస్తున్నారన్నారు. చంద్రబాబుకు మాలలపై ద్వేషం లేకుంటే, ఐపీఎస్ అధికారులు సంజయ్, సునీల్ కుమార్ లకు వెంటనే పోస్టింగులు ఇవ్వాలని జూలియన్ డిమాండ్ చేశారు. అలాగే రఘు రామ కృష్ణంరాజును డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి తప్పించాలని జూలియన్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మల్లెల బుల్లి బాబు, మేరిగ రమేష్, సలగల కెనడీ, తదితరులు ఉన్నారు.

# శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ఉల్లాసంగా సాగిన ఫేర్వెల్ డే వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 23)**

కందుకూరు పట్టణంలోని ఓ.వి రోడ్ నందు ఉన్న బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల వారి శ్రీ వివేక డిగ్రీ కళాశాల లో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఫేర్వెల్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో కళాశాల ప్రాంగణంలో ఆకర్షణీయంగా నిలిచారు. కోలాటం, నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ కర్తవ్యాన్ని గుర్తు తెచ్చుకొని మెలగాలని అలాగే తల్లి దండ్రుల కష్టాలను గుర్తు చేసుకుని వారు మీ మీద పెట్టుకున్న ఆశలను, ఆశయాలను నెరవేర్చుకునేలా క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాలలో స్థిరపడాలని విద్యార్థులకి సూచించారు. కళాశాల విజయపథంలో ముందుకు పోయేందుకు కారకులుగా నిలుస్తున్న తోటి యాజమాన్య సిబ్బందికి, ఉపాధ్యాయ సిబ్బంది కి, తల్లిదండ్రులకి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బి నరేంద్రబాబులు వారి విలువైన సందేశాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం అత్యధిక మార్కులు తెచ్చుకున్న మెరిట్ స్టూడెంట్స్‌కు, కళాశాల ఉపాధ్యాయ సిబ్బందికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వివేకా డిగ్రీ కళాశాల ఉపాధ్యాయ సిబ్బంది, బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమీ సిబ్బంది, బిఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ సిబ్బంది, డీన్స్, ప్రిన్సిపాల్స్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# మత్తు పదార్థాల పై అవగాహన కల్పించిన ముస్లిం యూత్ కమిటీ



**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 23)**

ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో కంభం పట్టణంలో "సే నో టు డ్రగ్స్ " అనే నినాదంతో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోస్టర్లు ప్రదర్శించారు. ఈ అవగాహనా పోస్టర్‌ను ఎంఈఓ సత్తార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తార్ మాట్లాడుతూ, యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని ఆయన అన్నారు. యువత మంచి భవిష్యత్తు కోసం మత్తు పదార్థాలకు 'నో' చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంబం ముస్లిం యూత్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. సమాజంలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు క్రిస్మస్ కానుక అందించిన పొడపాటి సుధాకర్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 23)**

క్రిస్మస్ పండుగ సందర్భంగా, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కార్మికులు సేవలను గుర్తించి ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు నగదు సహాయం అందించాలని భావించారు. ఆయన సూచనలతో టీడీపీ నాయకులు పొడపాటి సుధాకర్, మంగళవారం 13 మంది కార్మికులకు ఒక్కొక్కరికి 2 వేల రూపాయలు చొప్పున నగదు అందించారు. క్రిస్మస్ పండుగను కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎమ్మెల్యే నాగేశ్వరరావు, పొడపాటి సుధాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము, నాయకులు కన్నా ప్రసాద్, సుంకర చెంచురామిరెడ్డి, చిట్టా ప్రభాకర్‌రెడ్డి, ద్వారంస్వామి శేఖర్‌రెడ్డి, సంకె పాలచంద్రరావు, స్టూడియో వాసు, సుధాకర్, పున్నేపల్లి శీను, గోపాల్, మర్రిబోయిన వెంకయ్య, బ్రహ్మయ్య, కృష్ణ, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)**

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు మంగళవారం ముంగమూరు రోడ్ జంక్షన్ నందు సిగ్నల్ లైట్స్ యధావిధిగా ఏర్పాటు చేయడం జరిగింది. వాహనదారులందరు వాహనములను స్టాప్ లైన్ వద్ద క్రమ పద్దతిలో ఒకదాని తరువాత ఆపుకోవాలన్నారు. వాహనదారులందరు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్ రూల్స్ పాటించాలని, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారికి ఆటో మేటిక్‌గా చలానాలు జనరేట్ అవుతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్క వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనములు నడపాలని ట్రాఫిక్ సీఐ జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని , వాహనదారులందరూ ఎంవి యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలు చేరుకోవాలని తెలిపారు.

## వంగవీటి ఆశా కిరణ్ ను కలిసిన కాశీ విశ్వనాథ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)
కాపుల ఆరాధ్య నాయకుడు, బడుగుల ఆశాజీవి, విజయవాడ మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగారావు తనయ, త్వరలో విశాఖపట్నం నందు రంగానాడు కార్యక్రమం నిర్వహించనున్న ఆశా కిరణ్ మంగళవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని సారా ఆస్ట్రానా కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ పరిధిలో గల పొదిలి పట్టణానికి చెందిన కాపునాడు పట్టణ అధ్యక్షులు వెలుగోలు కాశీవిశ్వనాథ్ మర్యాద పూర్వకంగా ఆమెను కలుసుకుని బొకే అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అనేక మంది నాయకులు ఆమెను కలిసి ఈ నెల 26వ తేదీన వైజాగ్ నందు జరుగుతున్న రంగానాడు కార్యక్రమం విజయవంతం కావాలని విజ్ఞప్తి చేశారు. రంగా ఆశయాల సాధన కోసం ముందుకు వచ్చిన ఆశా కిరణ్ ను పలువురు కాపు సంఘ నాయకులు అభినందించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రకాశం పోలీసుల అడుగులు

### మాదక ద్రవ్యాలు సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, డిసెంబర్ 23)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గంజాయి అక్రమ రవాణాపై దృష్టి సారించి విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలో 19.09.2025 నుండి ఇప్పటి వరకు ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నమోదైన 6 గంజాయి కేసులలో మొత్తం 25 మంది నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 9 కిలోల 87 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే 5.9.2025 నుండి ఇప్పటి వరకు రైల్వే మార్గాల ద్వారా గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు, పలు రైళ్లలో తనిఖీలు నిర్వహించి, నమోదైన 10 కేసులలో 12 మందిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 72 కిలోల 647 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. రైలు ద్వారా గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా సమాజానికి పెద్ద ప్రమాదమని తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ దిశగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా రైల్వే మార్గాలు, బస్ స్టాండ్లు, లాడ్జీలు, అనుమానాస్పద ప్రదేశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, పార్సిళ్లు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, నిల్వ చేసే లేదా వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి , మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియజేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. మత్తు పదార్థాల నిర్మూలన ద్వారా ఆరోగ్యవంతమైన, నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# ప్రాథమిక రంగంలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 23)
ప్రాథమిక రంగంలో మెరుగైన ఫలితాలు రాబట్టేలా సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఈ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వ్యవసాయ - దాని అనుబంధ రంగాలలో నెలకొన్న పరిస్థితులపై ఆయన సమీక్షించారు. క్షేత్రస్థాయి స్థితిగతులు, ప్రభుత్వ పథకాల అమలు, పరిస్థితులకు తగినట్లుగా వృద్ధి సాధించేలా శాఖాపరమైన ప్రతిపాదనలపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (జి.ఎస్.డి.పి)లో ప్రాథమిక రంగం నుంచి వస్తున్న ఉత్పత్తి, వాటికి మరింత విలువ జోడింపు( జీ.వీ.ఏ) పై ఉన్నతాధికాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను అమలు చేసి, రసాయనాల వినియోగాన్ని తగ్గించి, మెరుగైన ఉత్పత్తి సాధించేలా శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మూస ధోరణి కాకుండా మారుతున్న పరిస్థితులు, మార్కెటింగ్ పై అవగాహన కలిగి రైతులు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. అవసరమైన స్థాయిలో యూరియా, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయకుండా చూడాలన్నారు. మంచి లాభాలు వచ్చేలా పంట మార్పిడి వైపు రైతులను మళ్లించాలన్నారు. జిల్లాలో సెరికల్చర్ సాగు విస్తరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పశువులకు అవసరమైన దాణా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని, పెండింగ్లో ఉన్న క్యాటిల్ షెడ్స్ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాలు, మాంసం, కోడిగుడ్ల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద పూర్తిస్థాయి ప్రయోజనాలు మత్స్యకారులకు అందించాలన్నారు. మైక్రో ఇరిగేషన్ పరికరాలను వినియోగించడం వలన కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించి మెరుగైన పంట దిగుబడులు పొందేలా చూడాలన్నారు. నిబంధనలు అమలు చేయటమే పనిగా కాకుండా వినూత్నంగా ఆలోచించి జిల్లాలో వ్యవసాయ, దాని అనుబంధ రంగాల ద్వారా మరింత ఉత్పత్తి వచ్చేలా అధికారులు, ఉద్యోగులు పనిచేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సిపిఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వరరావు, ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, నాబార్డ్ డిడిఎం రవికుమార్, జిల్లా సెరికల్చర్ అధికారి సుజన్ కుమార్, ఎల్.డి.ఎం. రమేష్, ప్రకృతి సేద్యం డిపిఎం సుభాషిణి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థిక ప్రగతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

### పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే ధ్యేయం

### ఐదేళ్ల వైసిపి పాలనలో రైతును నట్టేట ముంచిన జగన్



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 24)
రాష్ట్రంలో రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందరరేగా రైతు నాయకులు, మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చీఫ్ విప్ కార్యాలయం వద్ద రైతు విజ్ఞాన యాత్రను ప్రారంభించారు. అనంతరం చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ రైతు ఆర్థికంగా ప్రగతి సాధించినప్పుడే దేశ ప్రగతి సాధ్యమని తెలిపారు. అందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఉద్యానవనం పంటలను ప్రోత్సహిస్తు అనేక రైతులు కల్పిస్తున్నారని తెలిపారు. లాభ సాటిగా లేని సాధారణ పంట సాగు కాకుండా తక్కువ ఖర్చుతో అధిక లాభాలను ఆర్జించే ఉద్యానవన పంటలపై రైతులు మెలుకవలు నేర్చుకోవాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, ఆయిల్ ఫామ్ పంటలకు ప్రభుత్వం అనేక సబ్సిడీలు ఇస్తుందని తెలిపారు. గోదావరి ప్రాంతాల్లో ఉద్యాన పంట సాగును సందర్శించి సాగు పద్ధతులపై అవగతం చేసుకునేందుకు విజ్ఞాన యాత్రలు పెట్టడం జరిగిందన్నారు. దేశానికి వెన్నుముకైనా రైతును ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటుందన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి రైతులను నట్టేట ముంచారని వ్యాఖ్యానించారు. రైతుకు వ్యవసాయ పనిముట్లు, పండ్ల తోటల పెంపకం, బిందు సేద్యానికి ఉన్న రాయితీలను తొలగించి రైతుకు తీరని అన్యాయం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు సంక్షేమ పథకాలన్నీ ప్రవేశపెట్టి ఆదుకుంటుందని, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 90% రాయితీ కల్పించడం జరిగిందన్నారు. ఒకప్పుడు రక్తపాతానికి నిలయమైన రాయలసీమను సీఎం చంద్రబాబు నాయుడు సస్యశ్యామల చేశారని, రాయలసీమ రైతాంగాన్ని ఆయన చూపిన మార్గంతో రైతులు ఆర్థిక ప్రగతి సాధిస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాయలసీమ రైతుల లాగా ఉద్యానవన పంటలపై ఆసక్తి చూపి అధిక లాభాలతో ఆర్థిక ప్రగతి సాధించాలని కోరారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, 50 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమే క్రీడలతోనే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్







(షణ్ముఖ వెలుగు, అద్దంకి, డిసెంబర్ 23)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి నియోజకవర్గంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా సంతమాగులూరు మండలంలోని పుట్టావారిపాలెంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద 47 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షల విలువైన చెక్కులను మంత్రి స్వయంగా పంపిణీ చేశారు. ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జె పంగులూరు మండలం కొండమంజూలూరులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 9 జిల్లాలకు చెందిన జట్లు పాల్గొనడం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అత్యంత ముఖ్యమైన అవసరమని పేర్కొన్నారు. క్రీడల ద్వారా శారీరక ద ృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివ ృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పాఠశాలల్లో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందని, దీని ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగుపడి విద్యా ప్రమాణాలు పెరుగుతున్నాయని మంత్రి తెలిపారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో పలు సంస్కరణలు చేపడుతున్నామని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉన్నత చదువులు అభ్యసించే విద్యార్థులకు దేశంలో ఆంధ్రప్రదేశ్ దిక్సూచి కావాలని మంత్రి ఆకాంక్షించారు. మన దేశ యువతకు ఉద్యోగావకాశాలు మన దేశంలోనే కల్పించాల్సిన అవసరం ఉందని, ఆ మార్పు ఆంధ్రప్రదేశ్ నుంచే మొదలవుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. తదుపరి మేదరమెట్లలో నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. పతుల్, ఎన్టీఆర్ కాలనీలో పర్యటించిన మంత్రి గొట్టిపాటి రూ.3.70 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన చర్చిని ప్రారంభించారు. క్రిస్టియన్ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, కేక్ కట్ చేసి అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com